# ***Consolidated Edossier***

## Freedom Healthy Cooking Oils supports the construction of classrooms for Zilla Parishad High Schools, Habsiguda




## Date: 17th June, 2022

### Prepared by

KONNECTIONS IMAG
*we make the right impact*

# COVERAGE INDEX

| Freedom Healthy Cooking Oils supports the construction of classrooms for Zilla Parishad High Schools, Habsiguda | | | |
|---|---|---|---|
| **PRINT COVERAGE's - HYDERABAD** | | | |
| SNo | Date | Publication | Headline |
| 01 | 18.06.2022 | Eenadu | Govt schools like a corporate study: |
| 02 | 18.06.2022 | Sakshi | Donators support is appreciated |
| 03 | 18.06.2022 | Namaste Telangana | Govt schools like a corporate study: |
| 04 | 18.06.2022 | Andhra Jyothi | Support to develop of Govt schools |
| 05 | 18.06.2022 | Vaartha | Support the construction of extra classrooms with Rs. 85 lakhs: |
| 06 | 18.06.2022 | Mana Telangana | Govt schools like a schools: Sabitha |
| 07 | 18.06.2022 | Praja Paksham | Extra classrooms started |
| 08 | 18.06.2022 | Siasat Daily | Freedom Healthy Cooking Oils supports the construction of classrooms for Zilla Parishad High Schools, Habsiguda |
| **ONLINE COVERAGE's** | | | |
| 09 | www.passionateinmarketing.com | | https://www.passionateinmarketing.com/freedom-healthy-cooking-oils-supports-the-construction-of-classrooms-for-zilla-parishad-high-schools-habsiguda/ |
| 10 | www.biftoday.com | | https://www.biftoday.com/post/freedom-healthy-cooking-oils-supports-the-construction-of-classrooms-for-zilla-parishad-high-school |
| 11 | www.365telugu.com | | http://www.365telugu.com/freedom-healthy-cooking-oils-supports-the-construction-of-classrooms-for-zilla-parishad-high-schools-in-habsiguda/ool |
| 12 | www.youtube.com (VNews Telangana) | | https://www.youtube.com/watch?v=QD-ziN4Me0Y |
| 13 | www.youtube.com (IR Media) | | https://www.youtube.com/watch?v=QD-ziN4Me0Y |

Name of the Publication: Eenadu

Date: 18.06.2022

Page No: 12

Edition: Hyderabad

Headline: Govt schools like a corporate study: Minister

## 'కార్పొరేట్'కు దీటుగా సర్కారు బడులు: మంత్రి



అక్షరాలు దిద్దిస్తున్న మంత్రులు సబితారెడ్డి, మల్లారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తదితరులు

ఈనాడు, హైదరాబాద్/హబ్సిగూడ, న్యూస్‌టుడే: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. శుక్రవారం హబ్సిగూడలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రీడం ఆయిల్(జెమినీ ఎడిబుల్ ఆయిల్ ఫ్యాట్ ఇండియా లిమిటెడ్) సహకారంతో సుమారు రూ.85 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదుల భవనాన్ని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితో కలిసి సబితారెడ్డి ప్రారంభించారు. అనంతరం పాఠశాల భవనాన్ని పరిశీలించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అక్కడి నుంచి రామంతాపూర్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వ కళాశాలకు చేరుకున్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అక్కడి ప్రాంగణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పాలనాధికారి హరీష్, డీఈవో విజయకుమారి, ఫ్రీడం ఆయిల్ ఎండీ ప్రదీప్, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బన్నాల గీతా, ప్రభుదాస్, శ్రీదేవి, స్వర్ణరాజ్ తదితరులు పాల్గొన్నారు.

Name of the Publication: Sakshi

Date: 18.06.2022

Page No: 09

Edition: Hyderabad

Headline: Donators support is appreciated

# దాతల సహకారం అభినందనీయం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, కలెక్టర్ హరీష్, ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి



హబ్సిగూడ జెడ్పీ పాఠశాలలో అదనపు గదులను ప్రారంభిస్తున్న మంత్రులు సబితాఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, కలెక్టర్ హరీష్, ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

**మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి**

హబ్సిగూడ: ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెమిని ఎడిబుల్ ఆయిల్ ఫ్యాట్ ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో రూ.85 లక్షల వ్యయంతో ఆరు తరగతి గదులు నిర్మించడం అభినందనీయమని రాష్ట్ర మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదులను మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హరీష్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తోందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అనంతరం జెమిని ఎడిబుల్ ఆయిల్ ఫ్యాట్ ఇండియా లిమిటెడ్ ఎండీ ప్రదీప్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, అక్షయ్ చౌదరిలను వారు అభినందించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ విజయకుమారి, కార్పొరేటర్లు కక్కిరేని చేతన, స్వర్ణరాజ్, బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, బన్నాల గీత, పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, ధన్‌పాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, స్థానిక నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, కానం మహిపాల్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నర్సింగ్‌రావు, బీవీ.చారి, గిల్‌బర్ట్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

Name of the Publication: Namaste Telangana

Date: 18.06.2022

Page No: 06

Edition: Hyderabad

Headline: Govt schools like a corporate study: Minister

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- పాఠశాలల్లో ఆధునిక వసతుల కల్పన
- అదనపు తరగతి గదులు ప్రారంభం



తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్, జూన్ 17: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. హబ్సిగూడలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జెమినీ ఎడిబుల్ ఆయిల్ ఫ్యాట్ ఇండియా లిమిటెడ్ సహకారంతో రూ.85 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరు అదనపు తరగతి గదులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ హరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి, విద్యార్థులకు ఉత్తమ విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అనంతరం, విద్యార్థులతో మాట్లాడి, వారికి ప్రజా ప్రతినిధులు పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అక్షరాలు దిద్దించారు. అనంతరం, రామంతాపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించారు. తాత్కలికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఫీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, స్వర్ణరాజ్, జెర్రిపోతుల ప్రభుదాస్, బన్నాల గీతా ప్రవీణ్, బొంతు శ్రీదేవి, జెమినీ ఎడిబుల్ ఆయిల్ ఫ్యాట్ ఇండియా లిమిటెడ్ ఎండీ ప్రదీప్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్‌రెడ్డి, అక్షయ్ చౌదరి, డీఈఓ విజయ కుమారి, ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవి కుమార్, సాయిజెన్ శేఖర్, గరిక సుధాకర్ పాల్గొన్నారు.

Name of the Publication: Andhra Jyothi

Date: 18.06.2022

Page No: 07

Edition: Hyderabad

Headline: Support to develop of Govt schools

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకారం

**● దాతలకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపు**

**రామంతాపూర్, జూన్ 17 (ఆంధ్రజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలతో పాటు దాతలు సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. హబ్సిగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఫ్రీడమ్ ఆయిల్ కంపెనీ అందించిన రూ.85 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ చేతనతో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సబిత మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ హంగులు సమకూర్చడానికి తమ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సమస్యలుంటే తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. మేడ్చల్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ హరీష్, ఫ్రీడమ్ ఆయిల్ ఎండీ ప్రదీప్ చౌదరి, వైస్ ప్రెసిడెంట్లు చంద్రశేఖర్‌రెడ్డి, అక్షయ్ చౌదరి, జిల్లా విద్యాధికారిణి విజయకుమారి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్, బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, గీతా ప్రవీణ్, మాజీ కార్పొరేటర్లు ధన్‌పాల్‌రెడ్డి, కొత్త రామారావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి బద్దం భాస్కర్‌రెడ్డి, గడ్డం రవి, గరికె సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీచారి, ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి తదితరులు

**పాలిటెక్నిక్ కళాశాల సందర్శన**

రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను రాష్ట్ర మంత్రులు సబితారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యే జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ హరీష్ సందర్శించారు. ఉప్పల్‌లో కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలలోకి తరలించాలని ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి చేసిన సూచనల మేరకు మంత్రులు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. డిగ్రీ కళాశాలను తమ కళాశాల ప్రాంగణంలోకి తరలించవద్దని పాలిటెక్నిక్ విద్యార్థులు మంత్రి సబితను కోరారు. తమ హాస్టల్ శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనాన్ని హాస్టల్‌కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్ ఉన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ**

లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి నివాస గృహంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం అందజేశారు. ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరికె సుధాకర్ పాల్గొన్నారు.

Name of the Publication: Vaartha

Date: 18.06.2022

Page No: 04

Edition: Hyderabad

Headline: Support the construction of extra classrooms with Rs. 85 lakhs: Sabitha Indira Reddy

## రూ. 85 లక్షలతో అధనపు తరగతి గదులు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



అధనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్లు, ఇతర నాయకులు

ఉప్పల్, జూన్ 17 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం హబ్సిగూడలో రూ.85లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లలతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రైవేటు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ హరీష్, జిల్లా విద్యాధికారి విజయకుమారి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బన్నాల గీత, బొంతు శ్రీదేవి, స్వర్ణరాజు, ప్రభుదాస్, జెమిని ఆయిల్ ఎం.డి.ప్రదీప్‌చౌదరి, టిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, బన్నాల ప్రవీణ్, సాయిజెన్‌శేఖర్, లక్ష్మినారాయణ, పలువురు పార్టీ నేతలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

Name of the Publication: Mana Telangana

Date: 18.06.2022

Page No: 07

Edition: Hyderabad

Headline: Govt schools like a schools: Sabitha

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : సబిత

## హబ్సిగూడలో అదనపు గదులను ప్రారంభించిన మంత్రులు



మన తెలంగాణ/చర్లపల్లి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో జెమిని ఎడిబుల్ అయిల్ ప్యాట్ ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో రూ. 85 లక్షల రూపాయలతో నిర్మించిన ఆరు అదనపు గదులను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కటెపల్లి జనార్ధన్‌రెడ్డి, ఫీర్జాదిగూడ మేయర్ జెక్క వెంకట్‌రెడ్డిలతో కలసి ఆమె ప్రారంభించారు. అలాగే రామాంతపూర్ పాలిటెక్నిక్ కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని అదనపు గదుల నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యేను, జెమిని ఎడిబుల్ అయిల్ సంస్థ వారిని మంత్రి అభినందించారు. కార్పొరేట్ సంస్థలు సిఎస్‌అర్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌కుమార్, జెమిని సంస్థ అధ్యక్షుడు ప్రదీప్‌చౌదరీ, ఉపాధ్యాక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, అక్షయ్‌చౌదరీ, డిఈఓ విజయాకుమారి, కార్పొరేటర్లు స్వర్ణరాజు, బొంతు శ్రీదేవియాదవ్, జెరిపాతుల ప్రభుదాస్, బన్నల గీతప్రవీన్, చేతనహరీశ్, మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, దన్‌పాల్‌రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Name of the Publication: Praja Paksham

Date: 18.06.2022

Page No: 11

Edition: Hyderabad

Headline: Extra classrooms started



## అదనపు తరగతి గదులు ప్రారంభం

ప్రజాపక్షం/మేడ్చల్: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ జడ్పీ హైస్కూల్లో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, చామకూర మల్లారెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. జెమిని ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ అందించిన నిధుల సహకారంతో ఈ అదనపు తరగతి గదులను నిర్మించారు. అలాగే రామాంతపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Name of the Publication: Siasat Daily

Date: 18.06.2022

Page No: 09

Edition: Hyderabad

Headline: Freedom Healthy Cooking Oils supports the construction of classrooms for Zilla Parishad High Schools, Habsiguda

# فریڈم ہیلتی کوکنگ آئیلس کے عطیہ سے
# ضلع پریشد ہائی اسکول، حبشی گوڑہ میں کلاس رومس کی تعمیر



حیدرآباد۔17۔جون : (پریس نوٹ ) : فریڈم تیل تیار کرنے والی کمپنی، جیمینی ایڈیبل اینڈ فیاٹس انڈیا پرائیوٹ لمیٹیڈ (GEF India) نے اس کی کارپوریٹ سماجی ذمہ داری کے حصہ کے طور پر ضلع پریشد ہائی اسکول، حبشی گوڑہ کو85لاکھ روپئے کا عطیہ دیا۔ یہ رقم اس اسکول میں نئے کلاس رومس کی تعمیر اور انفراسٹرکچر کو بہتر بنانے کے لیے دی گئی ۔ اس نئی بلڈنگ کا افتتاح وزیر تعلیم پی سبیتا اندرا ریڈی نے کیا۔ اس تقریب میں مہمان خصوصی وزیر لیبر و روزگار سی ملا ریڈی، بی سبھاش ریڈی ایم ایل اے اپل، کے جناردھن ریڈی ایم ایل سی، اکشے چودھری گروپ وائس پریسیڈنٹ جیمینی ایڈیبلس اینڈ فیاٹس انڈیا، پی چندر شیکھر ریڈی سینیر وائس پریسیڈنٹ سیلس اینڈ مارکیٹنگ فریڈم ہیلتی کوکنگ آئیل، اسکول پرنسپل، ٹیچرس اور دوسرے موجود تھے ۔ زیڈ پی ایچ ایس حبشی گوڑہ اسکول بلڈنگ خستہ حالت میں تھی اور بچوں کے لیے غیر محفوظ تھی ۔ جی ای ایف انڈیا نے نئے کلاس رومس کی تعمیر کے لیے مالی مدد کی ۔ نئے تعمیر کردہ کلاس رومس ہوادار اور فرنشڈ ہیں اور ان میں بورڈس، ٹیبلس، فرنیچر وغیرہ موجود ہیں ۔ چندر شیکھر ریڈی نے کہا کہ 6 کلاس رومس اور ایک اسٹاف روم کے ساتھ اس اسکول کے ایک سیکشن کی تعمیر کے لیے ہم نے 85لاکھ روپئے کا عطیہ دیا تھا۔۔

Name of the Website: www.passionateinmarketing.com

Elink: https://www.passionateinmarketing.com/freedom-healthy-cooking-oils-supports-the-construction-of-classrooms-for-zilla-parishad-high-schools-habsiguda/



dyson v8
Upgrade to healthier everyday cleaning starting at ₹1 329/month*
Shop now
10-day money back guarantee



# Freedom Healthy Cooking Oils supports the construction of classrooms for Zilla Parishad High Schools, Habsiguda

By **Passionate in Marketing** - June 17, 2022 62 0



dyson v8
Upgrade to healthier everyday cleaning starting at ₹1 329/month*
Shop now

**Hyderabad: 17th June 2022: Gemini Edible & Fats India Pvt Ltd (GEF India) the makers of Freedom Oil** as a part of their CSR initiative to support the education of the underprivileged children of the society, donated Rs 85

dyson v8
Upgrade to healthier everyday cleaning starting at ₹1 329/month*
Shop now
*Terms and conditions apply.
10-day money back guarantee

**Also Read**

Yes Bank has chosen to dr
of the rehabilitation projec
**Rati Tikkha** - June 13, 2022

Name of the Website: www.biftoday.com

Elink: https://www.biftoday.com/post/freedom-healthy-cooking-oils-supports-the-construction-of-classrooms-for-zilla-parishad-high-school

All Posts    Health care    Log in / Sign up

araju0604 · 20 hours ago · 2 min read

# Freedom Healthy Cooking Oils supports the construction of classrooms for Zilla Parishad High School




**Hyderabad: 17th June 2022: Gemini Edible & Fats India Pvt Ltd (GEF India) the makers of Freedom Oil** as a part of their CSR initiative to support the education of the underprivileged children of the society, donated Rs 85 lakhs to Zilla Parishad High School, Habsiguda, to construct new classrooms and upgrade the infrastructure at the school. The new building was inaugurated by **Hon'ble Education Minister, Patlolla Sabitha Indra Reddy, Government of Telangana** in the presence of Chief Guest **Mr. Chamakura Malla Reddy, Minister of Labour and Employment in Telangana, Mr. Bethi Subhas Reddy, MLA UPPAL, Mr. Katepally Janardhan Reddy, MLC, Mr. Akshay Chowdhry, Group Vice President, Gemini Edibles and Fats India Ltd, Mr. P. Chandra Shekhara Reddy, Senior Vice President, Sales & Marketing, Freedom Healthy Cooking Oils** along withother dignitaries, school principal, and Teachers.

The ZHPS Habsiguda school building was in a dilapidated condition and unsafe for children

Name of the Website: www.365telugu.com

Elink: http://www.365telugu.com/freedom-healthy-cooking-oils-supports-the-construction-of-classrooms-for-zilla-parishad-high-schools-in-habsiguda/ool

365 TELUGU | Your Voice is Our Weapon

HOME TS NEWS AP NEWS NATIONAL WORLD LIFE STYLE POLITICS SPORTS TRENDING

Freedom Refined Sunflower Oil

## Freedom Healthy Cooking Oils Supports The Construction Of Classrooms For Zilla Parishad High Schools In Habsiguda

Business Featured Posts National Top Stories Trending TS News

June 17, 2022 Pasupuleti Srilakshmi

Spread the News

0 Shares



Name of the Website: www.youtube.com

Elink: https://www.youtube.com/watch?v=QD-ziN4Me0Y



Name of the Website: www.youtube.com

Elink: https://www.youtube.com/watch?v=QD-ziN4Me0Y

